Series JBB/C

SET-4

Code No. **11/C**

Roll No. [ ][ ][ ][ ][ ][ ][ ][ ]

Candidates must write the Code on the title page of the answer-book.

| **సూచనా** | **NOTE** |
|---|---|
| (I) ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **11** పుటలు ఉన్నాయో లేదో చూడండి. | (I) Please check that this question paper contains **11** printed pages. |
| (II) విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి. | (II) Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate. |
| (III) **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి. | (III) Please check that this question paper contains **17** questions. |
| (IV) సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుససంఖ్యను రాయండి. | (IV) Please write down the Serial Number of the question in the answer-book before attempting it. |
| (V) ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు. | (V) 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period. |

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

## విభాగం - ఎ

**1.** క్రింది గద్య భాగాన్ని చదివి దిగువనీయబడిన ప్రశ్నలకు సరైన జవాబులను ఎన్నుకొని రాయండి : *5×2=10*

"నవల" అనేపదం "నొవెల్" అనే ఆంగ్ల పదం నుండి తెలుగులోనికి వచ్చింది. ఆంగ్లంలో "నొవెల్" అనే పదం "నొవెల్లా" అనే ఇటాలియన్ పదం నుండి వచ్చింది. క్రీ.శ. 1340 లో 'బోకేషియా' అనే ఇటలీ దేశస్థుడు ప్రపంచంలోని ప్రేమకథల్ని రాశాడు వీటికి ఇటాలియన్ భాషలో "నొవెల్లి" అని పేరు వచ్చింది. లాటిన్‌లో నవల అనే పదానికి "నోవిలస్" లేదా "నోవస్" అనీ, ఫ్రెంచ్‌లో "నోవా" అనీ అంటారు. సంస్కృతంలో నవలా అనీ, మరాఠీ, కన్నడం, గుజరాతీ భాషల్లో కాదంబరీ అనీ, బెంగాళీ, పంజాబీ, అస్సామి, ఒరియా, హిందీ భాషల్లో ఉపన్యాస్ అనీ, ఉర్దూలో నవల అనీ, తమిళంలో పుదినం, నావెల్, కావల్ అనీ అంటారు. ఒక వ్యక్తి జీవితాన్ని గురించిగాని, జీవితంలోని ఒక ముఖ్య భాగాన్ని గురించిగాని చిత్రించేదే "నవల". శ్రీరంగరాజచరిత్రను 1872 లో నరహరిగోపాలకృష్ణమశెట్టి "నవీన ప్రబంధము" అని అన్నారు. రాజశేఖర చరిత్రను 1878 లో కందుకూరి వీరేశలింగం "వచన ప్రబంధము" అని పిలిచాడు. ఇంచుమించు ఇరవై ఏళ్ళ తర్వాత అంటే 1897 లో కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కందుకూరి వారి రాజశేఖర చరిత్రను విమర్శిస్తూ దాని పీఠికలో "నవల" అనే పదాన్ని మొట్టమొదటి సారిగా రాశాడు. అప్పటి నుంచి ఆంగ్ల భాషలోని "నావెల్" పేరు తెలుగుభాషలో నవలగా ప్రసిద్ధికెక్కింది. తెలుగు నవలా రచయితల్లో పేరెన్నిక గన్నవాళ్ళలో ఎందరో ఉన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, ఉన్నవ లక్ష్మీనారాయణ, విశ్వానాధ సత్యనారాయణ, అడివి బాపిరాజు, బుచ్చిబాబు, చలం గోపీచంద్, రాచకొండవిశ్వనాధ శాస్త్రి, కాశీపట్నం రామారావు, రంగనాయకమ్మ, యుద్దనపూడి సులోచన, జయంతి సూరమ్మ, మల్లవరపు సుబ్బమ్మ, కాంచనవల్లి కనకమ్మ, కనుపర్తి వరలక్ష్మి మొదలైన ప్రముఖ నవలాకారులు వున్నారు. వీరి నవలల్లో సంఘసంస్కరణ, అవినీతి, స్వాతంత్ర్య సముపార్జన, స్త్రీజనోద్ధరణ, బాల వితంతువుల దురవస్థలు, పురుషులు స్త్రీలను పెట్టిన బాధలు ఇలా ఒకటేమిటి సమాజంలో ఉన్న అనేక విషయాలను నవలా వస్తువుగా తీసుకొని ప్రతిభావంతంగా నవలలు రాశారు. 1867 లో కొక్కొండ వేంకట రత్నం పంతులుగారు రాసిన "మహాశ్వేత" తెలుగులో మొదటి నవల అని చరిత్రకారుల అభిప్రాయం. 1872 లో నరహరి గోపాలకృష్ణమ శెట్టి

రాసిన "శ్రీరంగరాజచరిత్ర" తెలుగులో రెండవ నవల. మూడవ నవల కందుకూరి వీరేశలింగం రచించిన "రాజశేఖర చరిత్ర". మహాశ్వేతను కొక్కొండ వెంకటరత్నంగారు సంస్కృతంలో బాణుడు రాసిన "కాదంబరి" లోని మహాశ్వేత కథను ఆధారంగా చేసుకుని అనువదించారు. "రాజశేఖరచరిత్ర" స్వతంత్ర్య రచనానిపించేంత సహజంగా రాసిన అనువాద నవల. దీనికి మూలం ఆలివర్ గోల్డ్ స్మిత్ రాసిన "వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" నవల. కందుకూరి వారి ప్రభావం చిలకమర్తివారిపై పడింది. ఆ ప్రభావంతో "రామచంద్ర విజయం" అనే నవలను రాశారు. వీరేశలింగం రాజశేఖర చరిత్రను రాయడమే కాకుండా "చింతామణి" అనే పత్రికలో నవలలపోటీని నిర్వహించి నవలా రచనను ఎంతగానో ప్రోత్సాహించారు. చింతామణి పత్రిక జరిపిన నవలా పోటేల్లో ఖండవల్లి రామచంద్రుడు గారి "ధర్మవతీ విలాసం" అనే నవల మొదటి బహుమతి పొందింది. జి.వి.ఎస్. దొరస్వామయ్య 1899 లో రచించిన "కపాలకుండలం" తెలుగులో వచ్చినమొట్టమొదటి అనువాద నవల. అనంతర కాలంలో నవలల్లో అనేక మార్పులు వచ్చాయి. కథా వస్తువును బట్టి నవలల్లో అనేక భేదాలు ఏర్పడ్డాయి. సాంఘిక నవలలు, చారిత్రకనవలలు, పౌరాణికనవలలు, రాజకీయ నవలలు, హాస్యనవలలు, డిటెక్టివ్ నవలలు, అనువాద నవలలు, మనోవైజ్ఞానిక నవలలు, వైజ్ఞానికాభాసనవలలు, పిల్లల నవలలు, అశ్లీల నవలలు, మొదలైనవి నేటి నవలా ప్రక్రియలో కనిపిస్తున్న భేదాలు. ఇతర సాహిత్య ప్రక్రియల స్వరూప స్వభావాలు ఈ నవలా ప్రక్రియలో ఇమిడిపోయాయి. జీవిత వాస్తవాల్ని విశదీకరించడానికి, లోతుగా చిత్రించడానికి అనువైంది నవల చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సామాజిక, నైతిక, తాత్విక విషయాలతో పాటు, మానవ మనస్తత్వాన్ని కూడా చిత్రంచగలగి విశిష్టతను సంతరించుకొన్న ఆధునిక సాహిత్య ప్రక్రియ నవల. ఏది ఏమైనా వాస్తవ సమాజాన్ని, సమకాలీన సమాజాన్ని మనముందు ఉంచ గలిగేది నవల.

**ప్రశ్నలు :**

(i) "కపాలకుండలం" నవలను దొరస్వామయ్య ఏ సంవత్సరంలో రచించారు

(అ) 1963

(ఆ) 1889

(ఇ) 1983

(ఈ) 1899

(ii) తెలుగులో వచ్చిన మొదటి నవల పేరేమిటి ?

(అ) మాలపల్లి

(ఆ) శ్రీరంగారాజ చరిత్ర

(ఇ) మహాశ్వేత

(ఈ) రాజశేఖర చరిత్ర

(iii) 'రాజశేఖర చరిత్రను' రచించినదెవరు ?

(అ) కొక్కొండ వెంకటరత్నం

(ఆ) గురజాడ అప్పారావు

(ఇ) నరహరి గోపాల కృష్ణమశెట్టి

(ఈ) కందుకూరి వీరేశలింగం

(iv) 'కాదంబరి' గ్రంథాన్ని రచించిన దెవరు ?

(అ) గుణాఢ్యుడు

(ఆ) పాణిని

(ఇ) బాణుడు

(ఈ) చాణక్యుడు

(v) 'నవల' అనే పదం ఆంగ్లభాషలోని ఏ పదం నుండి తెలుగు లోనికి వచ్చింది ?

(అ) నొవెల్

(ఆ) నోవా

(ఇ) నోవిలాస్

(ఈ) నోవెల్లి

## విభాగం – బి

**2.** క్రింద సూచించిన విధంగా, పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×5=5*

'నెల్లూరు శాంతినగర్ నివాసి విద్యాసాగర్ తమ ప్రాంతంలో మంచినీటి కొరతవల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరిస్తూ, తగిన చర్యలు చేపట్టమని కోరుతూ పురపాలక సంఘం అధికారికి రాసినట్లుగా లేఖ' రాయండి.

**3.** ఈ కింది వానిలో ఏదైనా **ఒక** అంశాన్ని గురించి సుమారు (200) రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×8=8*

(i) జాతీయ సమైక్యత

(ii) అడవులు – ప్రాముఖ్యం

(iii) ఉగ్రవాదం – నిర్మూలన

(iv) నీకునచ్చిన క్రీడాకారుడు

## విభాగం – సి

**4.** ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి : *4×1=4*

"దెసలను కొమ్మలొయ్యనతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం"

(i) పై పద్య పాదం ఏ వృత్త పద్యానికి చెందింది ?

(అ) శార్దూలం

(ఆ) చంపకమాల

(ఇ) మత్తేభం

(ఈ) ఉత్పలమాల

(ii) పై పద్య పాదంలో గల 'జ' గణాలు ఎన్ని ?

(అ) 1
(ఆ) 3
(ఇ) 4
(ఈ) 2

(iii) పై పద్య పాదంలో గల గణాల సంఖ్య ?

(అ) 5
(ఆ) 6
(ఇ) 7
(ఈ) 8

(iv) పై పద్యపాదంలో మొత్తం ఎన్ని అక్షరాలుంటాయి ?

(అ) 22
(ఆ) 21
(ఇ) 19
(ఈ) 20

**5.** క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనదానిని ఎన్నుకొని రాయండి : *2×1=2*

(i) "ఆనగర మందలి మేడలు చుక్కలను తాకుచున్నవి" ఇందులోని అలంకారాన్ని గుర్తించండి ?

(అ) ఉపమాలంకారం
(ఆ) అతిశయోక్తి అలంకారం
(ఇ) క్రమాలంకారం
(ఈ) అర్థాంతరన్యాసాలంకారం

(ii) "ఒక క్రమాన్ని అనుసరించి పదాలను ఉపయోగించినచో" ఏ అలంకారం అంటారు ?

(అ) అర్థాంతర న్యాసాలంకారం
(ఆ) ఉపమాలంకారం
(ఇ) అతిశయోక్తి అలంకారం
(ఈ) క్రమాలంకారం

**6.** కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరైన సమాధానాలను గుర్తించి రాయండి : *4×1=4*

(i) "కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల ఱ, డలకు అచ్చు పరమగునపుడు ద్వీరుక్తటకారమాదేశమగును" ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(అ) పడ్వాదిసంధి

(ఆ) పుంప్వాదేశ సంధి

(ఇ) ఆమ్రేడిత సంధి

(ఈ) ద్విరుక్త టకారాదేశ సంధి

(ii) 'పడ్వాదులు' అనగా ?

(అ) పడు, పట్టు, పాడు మొదలైనవి

(ఆ) ఏ, ఓ, అర్‌లు

(ఇ) ఐ, ఔ, లు

(ఈ) ఆ, ఈ, ఏలు

(iii) "కట్టకడ" – ఇది ఏ సంధి ?

(అ) ఆమ్రేడిత సంధి

(ఆ) పుంప్వాదేశ సంధి

(ఇ) రుగాగమ సంధి

(ఈ) పడ్వాది సంధి

(iv) 'సరసపుమాట' అనే పదాన్ని విడదీయగా .......

(అ) సరసము + మాట

(ఆ) సరసం + మాట

(ఇ) సరసపు + మాట

(ఈ) సరసింపు + మాట

**7.** కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరైన దానిని గుర్తించిరాయండి : *2×1=2*

(i) ఉభయపదార్థ ప్రధానమైనది ఏ సమాసం ?

(అ) బహువ్రీహి సమాసం

(ఆ) రూపక సమాసం

(ఇ) ద్వంద్వ సమాసం

(ఈ) ద్విగు సమాసం

(ii) కింది వానిలో 'రూపక సమాసాని' కి చెందిన ఉదాహరణ ఏది ?

(అ) కూరగాయలు

(ఆ) ఏడుగంటలు

(ఇ) కోపాగ్ని

(ఈ) పద్మాక్షి

**8.** కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థంరాసి సొంతవాక్యాల్లో ప్రయోగించండి : *2×2=4*

(i) మొసలి కన్నీరు

(ii) వీక్షించు

(iii) పొద్దస్తమానం

(iv) గుండెలు బరువెక్కడం

**9.** కింది వాటిలో **రెండు** సామెతలకు అర్థాలు రాయండి : *2×1=2*

(i) తీగలాగితే డొంకంతా కదిలినట్లు

(ii) కందకు లేని దురద కత్తిపీటకెందుకు

(iii) కర్ర విరగదు, పాము చావదు

(iv) కాకిపిల్ల కాకికి ముద్దు

**10.** క్రింది పదాలకు, దిగువ ఇచ్చిన వాటిలో సరైన పర్యాయపదాలను ఎన్నుకొని రాయండి : *2×1=2*

(i) 'ఏనుగు'

(అ) కరి, వారణము

(ఆ) తురగము, వాహనము

(ఇ) సర్పము, పన్నగము

(ఈ) తుండము, పారావతము

(ii) 'పవనము'

(అ) మంట, అగ్ని

(ఆ) నీరు, జలము

(ఇ) గాలి, మారుతం

(ఈ) మేఘము, జలధరము

## విభాగం – డి

**11.** కింది వానిలో ఏదైన **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×4=4*

(i) "పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.

(ii) గోరంత దీపాలు కథానికలోని వృద్ధుని పాత్రస్వభావాన్ని, గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి.

**12.** కింది ప్రశ్నల్లో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా సమాధానం రాయండి : *1×2=2*

(i) రాజధాని నగరమంటే ఏమిటి ? రాజధాని నగరానికి మామూలు నగరాలకు గల తేడా ఊహించి రాయండి.

(ii) రైలు పెట్టెలో ఊడుస్తున్న బాలుడి గురించి వృద్ధుడు ఏంచే శాడు ?

**13.** కింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) అధ్యాత్మిక కేంద్రంగా అమరావతి నేటికీ విరాజిల్లుతోంది.

(ii) అనృతమాడుట కంటె మౌనము మేలు.

(iii) ప్రతివాళ్ళూ ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని.
ప్రతివాళ్ళూ ప్రయత్నించారు చరిత్రను మార్చటానికి.

(iv) పావురాలకు అద్భుతమైన దిశాపరిజ్ఞానం ఉంది.

**14.** కింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థం రాయండి : *1×7=7*

(i) వడిగొని ఱేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁబు
ప్పొడిదలమెక్కితేనియలు పొంగితరంగలుగా జెలంగిపై
బడు నెలదేటిదాటులకు బండువులై నవసౌరభంబులు
గ్గడువుగ నుల్ల సిల్లె ఘనకైరవషండము నిండు వెన్నెలన్

(ii) జాతుల్సెప్పుట, సేవచేయుట మృషల్ సంధించుట న్యాయాప
ఖ్యాతింబొందుట, కొండెగాడవుట, హిం సారంభకుండౌట, మి
ధ్యాతాత్పర్యము లాడుటన్నిము పర ద్రవ్యంబునాశించి, మా
శ్రీతానెన్ని యుగంబులుండగలదో శ్రీకాళహస్తీశ్వరా

**15.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి : *1×4=4*

(i) 'వెన్నెల' పాఠంలో కవి వెన్నెలను వర్ణించడానికి ఏయే అంశాల నెన్నుకున్నాడో తెల్పండి.

(ii) 'మాణిక్య వీణ' కవితాసారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

**16.** కింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) కాటుక గ్రుక్కినట్లు కరవటంబన జగడండఖండమమరె.

(ii) ఏ హెంóదవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే.

(iii) ఒకచోట నిలబడి దక్షిణంవైపు చూశాడు.

(iv) మోడులు చివురించేలా పాడడం ఆరంభించినాడు.

**17.** కింది వానిలో **రెండు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి : *2×4=8*

(i) సీతారాముల దండ కారణ్య వాస వృత్తాంతాన్నితెలపండి.

(ii) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

(iii) సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.

(iv) సేతువు నిర్మాణం గురించి రాయండి.